క్లుప్తంగా

నేడు నర్సాపూర్‌కు కేంద్ర మంత్రి

నర్సాపూర్: కేంద్ర మంత్రి పురుషోత్తం రూపాలా సోమవారం నర్సాపూర్ వస్తున్నారని బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ మల్లేశ్‌గౌడ్, నర్సాపూర్ పట్టణ అధ్యక్షుడు ఆంజనేయులుగౌడ్ చెప్పారు. రెడ్డిపల్లి సమీపంలోని శ్రీ శ్రీనివాస ఫంక్షన్ హాల్‌లో సోమవారం మధ్యాహ్నం ఒంటి గంటకు నియోజకవర్గంలోని కుల సంఘాల నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొంటారని తెలిపారు.

కేలండర్ ఆవిష్కరణ



కేలండర్‌ను ఆవిష్కరిస్తున్న సంఘం నాయకులు

నర్సాపూర్: అఖిల భారత యాదవ సంఘం కేలండర్‌ను ఆదివారం యాదవ సంఘం నాయకులు నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ మురళీయాదవ్, ప్రాథమిక సహకార సంఘం చైర్మన్ రాజుయాదవ్, యాదవ సంఘం నాయకులు కేలండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు మల్లేశ్‌యాదవ్, కౌన్సిలర్ రాజేందర్‌యాదవ్, నాయకులు మల్లేశ్‌యాదవ్, రవి, రమేశ్, దేవేందర్, శ్రీశైలం, లక్ష్మణ్, నవీన్ పాల్గొన్నారు.

శివ్వంపేటలో ..



శివ్వంపేట(నర్సాపూర్): మండల కేంద్రంలో..

శివ్వంపేట(నర్సాపూర్): ఎస్‌జీటీయూ జిల్లా కేలండర్‌ని ఆదివారం జిల్లా ఎంపీపీల ఫోరం అధ్యక్షుడు కల్లూరి హరికృష్ణ శివ్వంపేటలో ఆవిష్కరించారు. విద్యార్థులను బావి పౌరువులుగా తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయులు పాత్ర కీలకమన్నారు. కార్యక్రమంలో మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షురాలు లావణ్య, ఎస్‌జీటీయూ మండల అధ్యక్షుడు సత్యం తదితరులున్నారు.

నియామకాలు



నియామక ఉత్తర్వులు అందుకుంటున్న రామాగౌడ్

నర్సాపూర్: మెదక్ జిల్లా యువజన కాంగ్రెస్‌లో పలువురు నాయకులను ఆయా పదవుల్లో జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి ఆదివారం నియమించారు. నర్సాపూర్ నియోజకవర్గానికి చెందిన రామాగౌడ్‌ను జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా, నర్సాపూర్‌కు చెందిన ఆనంద్‌కుమార్‌ను మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా నియమిస్తూ నియామకం ఉత్తర్వులను వారికి అందజేశారు. తనను యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించినందుకు రామాగౌడ్, మండల అధ్యక్షుడిగా నియమించినందుకు ఆనంద్ కుమార్‌లు జిల్లా అధ్యక్షుడితో పాటు పార్టీ ముఖ్య నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.

దుప్పట్ల పంపిణీ



దుప్పట్లు పంపిణీ చేస్తున్న డాక్టర్ శివదయాళ్

మెదక్ జోన్: పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో విధులు నిర్వర్తించే గైనకాలజిస్ట్ డాక్టర్ శివ దయాదళ్ తల్లి గట్టమ్మ ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆదివారం స్థానిక చర్చి కంపౌండ్‌లోని సంధ్యా నిలయం వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం చేసి, దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ శివ దయాల్ మాట్లాడుతూ.. అమ్మ వర్ధంతి రోజున వృద్ధులకు అన్నదానం చేయడం వల్ల తనకు ఎంతో సంతృప్తిని ఇచ్చిందన్నారు. గట్టమ్మ చిత్ర పటానికి జిల్లా ఆస్పత్రి సూపరింటెండెంట్ డా. చంద్రశేఖర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

వెల్దుర్తి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా శ్రీకాంత్



నియమాక పత్రం అందుకుంటున్న శ్రీకాంత్

వెల్దుర్తి(తూప్రాన్): మండల కేంద్రానికి చెందిన శ్రీకాంత్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఆదివారం మండల కేంద్రంలో జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో నూతన అధ్యక్షుడిని ఎన్నుకున్నట్లు శ్రీకాంత్ తెలిపారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ.. పార్టీ తనపై నమ్మకంతో ఈ పదవి ఇచ్చినందుకు పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని, తనకు పదవి ఇచ్చిన వారందరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సపూర్ అసెంబ్లీ యూత్ అధ్యక్షుడు రియాజ్, జనరల్ సెక్రటరీ ప్రేమ్ పాల్గొన్నారు.

ఇష్టారాజ్యంగా చెట్ల నరికివేత

- పర్యావరణానికి గొడ్డలి పెట్టు.. వాల్టా చట్టానికి తూట్లు
- అనుమతులు లేకుండా కలప వ్యాపారం



చిల్వెర గ్రామ శివారులో లారీలో కలపను నింపుతున్న దృశ్యం



చిల్వెర గ్రామ శివారులో నిల్వ చేసిన కలప

అల్లాదుర్గం(మెదక్): అధికారుల పర్యవేక్షణ లోపం, నిఘా లేక చెట్లపై గొడ్డలివేట్లు పడుతున్నాయి. పర్యావరణాన్ని రక్షించాలనే ఉద్దేశంతో ఒక వైపు ప్రభుత్వం హరితహారం పథకం కింద మొక్కలు నాటుతుంటే, మరోవైపు అక్రమ కలప వ్యాపారులు యథేచ్ఛగా చెట్లను నరుకుతూ.. లక్షలు అర్జిస్తున్నారు. వాల్టా చట్టం అక్రమ వ్యాపారులకు చుట్టంగా మారింది. ఏలాంటి అనుమతులు లేకుండానే భారీ వృక్షాలను నరుకుతున్నారు. గ్రామాల్లో చిన్న చిన్న చెట్లతో పాటు భారీ వృక్షాలు కనుమరుగవుతున్నా.. రెవెన్యూ, ఆటవీ శాఖ అధికారులు ఆటు వైపు కన్నెత్తి చూడటం లేదు. అల్లాదుర్గం మండలంలో అక్రమ కలప వ్యాపారం జోరుగా సాగుతోంది.

- మండల పరిధిలోని రాంపూర్, అప్పాజీపల్లి, మందాపూర్, సీతానగర్ గ్రామాల్లో అక్రమార్కులు చెట్లను నరికి రాత్రికి రాత్రి లారీల్లో తరలిస్తున్నారు.
- ఈ అక్రమ వ్యాపారులు శని, ఆదివారాల్లో లారీల్లో యథేచ్ఛగా కలపను ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారు. అల్లాదుర్గం మండలం పెద్దశంకరంపేట అటవీ శాఖ పరిధిలో ఉంది.
- చెట్లను నరికి కలప దుంగలను రోడ్డు పక్కనే తరలించేందుకు సిద్ధంగా ఉంచినా.. అధికారులు మాత్రం వాటి జోలికి పోకపోవడంతో పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.
- రైతులపాలాల్లో ఉన్న చెట్లను నరుకుకోవాలంటే ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. రైతు ఏ సర్వే నంబర్‌లో ఎన్ని చెట్లు నరుకుతారో ఒక్కో చెట్టుకు రూ.50 చెల్లించాల్సి ఉంటుంది. అక్రమ వ్యాపారులు ఏలాంటి అనుమతులు లేకుండా చెట్లను నరుకుతూ పరిశ్రమలకు, హైదరాబాద్, ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారు. దీంతో ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతుంది.
- అక్రమ వ్యాపారాన్ని అరికట్టాల్సిన అధికారులు చేతులు ముడుచుకొని కూర్చుంటున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. అక్రమంగా కలప లారీలో తరలిస్తున్నట్లు అటవీ అధికారులకు స్థానికులు సమాచారం ఇచ్చినా చర్యలు తీసుకోవడం లేదనే విమర్శలు వస్తున్నాయి.
- సుబాబుల్, నీలగిరి చెట్లకు అనుమతులు అవసరం లేదని ఫారెస్ట్ సిబ్బంది చెప్పడం గమనార్హం.
- పట్టపగలే లారీలో కలపను తరలిస్తే, పట్టించుకునే వారే లేరు. హరితహారం కింద మొక్కలు నాటుతుంటే మరో వైపు లారీలకు లారీ చెట్లు కనుమరుగవుతుంటే హరితహారం ఎందుకని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.

కేసులు నమోదు చేస్తాం

రైతులు, కలప వ్యాపారులు అనుమతులు లేకుండా కలపను తరలిస్తే కేసులు నమోదు చేస్తాం. ఇటీవల సీతానగర్ గ్రామంలో అక్రమ కలపను పట్టుకుని కేసు నమోదు చేశాం. చెట్టు నరకాలంటే ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుని అనుమతి పొందాలి. ఈ ప్రాంతంలో అనుమతి లేకుండా కలప తరలిస్తున్నట్లు సమాచారం ఉంది. నిఘా పెట్టి చర్యలు తీసుకుంటాం.

– వికాస్, పెద్దశంకరంపేట అటవీ శాఖ రేంజ్ అధికారి

రోడ్డుపై అసంపూర్తి మరమ్మతులు



రోడ్డుపై ఉన్న మట్టి

నర్సాపూర్: జాతీయ రహదారిపై అసంపూర్తిగా చేసిన మరమ్మతులతో రాకపోకలకు ఇబ్బందులు కల్గుతున్నాయని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నర్సాపూర్ జాతీయ రహదారి పక్క నుంచి మిషన్ భగీరథ పైపులైన్ ఉంది. స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయ సమీపంలో రోడ్డు పక్క నుంచి ఉన్న నీటి పైపులైన్ నుంచి నీరు లీకేజీ కావడంతో సుమారు రెండు నెలల క్రితం మరమ్మతులు చేశారు. పైపులైన్‌కు మరమ్మతులు చేసేందుకు గాను రోడ్డును తవ్వి మరమ్మతు చేసి, రోడ్డుకు సమానంగా గుంతను పూడ్చకపోవడంతో పాటు మరమ్మతుల కోసం తవ్విన ప్రాంతంలో తారు వేయకుండా అలాగే వదిలేశారు. దీంతో రోడ్డుపై ఎత్తు ఒంపులుగా తయారైంది. గుంతను పూర్తి స్థాయిలో మరమ్మతు చేయకుండా రెండు నెలలుగా అలాగే వదిలేశారు. కాగా రోడ్డుపై వెళ్లే వాహనదారులు పూర్తిస్థాయిలో మరమ్మతులు చేయాలని కోరుతున్నారు. ఈ విషయమై మిషన్ భగీరథ డీఈఈ ప్రవీణ్‌కుమార్‌ను వివరణ కోరగా, నియోజకవర్గంలో మిషన్ భగీరథ పథకం నిర్వహిస్తున్న బీఆర్‌సీ సంస్థతో పూర్తి స్థాయి మరమ్మతులు చేయిస్తానని చెప్పారు.

క్షుద్ర పూజలు కలకలం

భయాందోళనలో ప్రజలు



ముస్లాపూర్ గ్రామ శివారులో క్షుద్ర పూజలు చేసిన దృశ్యం

అల్లాదుర్గం(మెదక్): గ్రామీణా ప్రాంతాల్లో నేటికి క్షుద్ర పూజలు చేస్తుండడంతో ప్రజలు భయాందోళనకు గురి అవుతున్నారు. మండలంలోని ముస్లాపూర్ గ్రామ శివారులో ఆదివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు క్షుద్రపూజలు చేశారు. వంద సంఖ్యలో నిమ్మకాయలు, గుమ్మడికాయ, పసుపు, కుంకుమ, బొమ్మ పెట్టి పూజలు చేశారు. ఇది చూసిన స్థానికులు కొందరు క్షుద్ర పూజలు చేసి, చేతబడి చేస్తున్నారని గ్రామంలో పుకార్లు లేపారు. దీంతో స్థానికులు ఆటు వైపు వెళ్లడానికి జంకుతున్నారు. క్షుద్ర పూజలు చేస్తూ భయపెడుతున్న వారిపై పోలీసులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఈ విషయంపై స్థానిక పోలీసులకు సహితం సమాచారం ఇచ్చారు.

తునికి నల్లపోచమ్మదేవి ఆలయంలో భక్తుల రద్దీ



ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని తునికి నల్ల పోచమ్మదేవి ఆలయంలో ఆదివారం భక్తుల రద్దీ నెలకొంది. వివిధ జిల్లాల నుంచి వచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం అమ్మవారికి ఆలయ ఈఓ మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో అర్చకులు శివప్ప, రాజేశ్ అమ్మవారికి అభిషేకం నిర్వహించి, ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు దర్శనం కల్పించారు. భక్తులు అమ్మవారికి బోనాలు తీయడంతో పాటు ఒడి బియ్యం పోసి మొక్కులు తీర్చుకున్నారు. పలువురు భక్తులు తలనీలాలు సమర్పించగా, వాహనాలకు సైతం పూజలు చేసి, మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయానికి వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఈఓ మోహన్‌రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ వెంకట్‌రెడ్డి పర్యవేక్షించారు.

ప్లాస్టిక్ నియంత్రణకు చర్యలు



తూప్రాన్: చెత్తను తొలగిస్తున్న పాలక వర్గం, యువత



మనోహరాబాద్(తూప్రాన్): పిచ్చి మొక్కలను తొలగిస్తున్న గ్రామ యువకులు

తూప్రాన్: మండలంలోని మల్కాపూర్ ఆదర్శ గ్రామంలో వంద శాతం ప్లాస్టిక్ నియంత్రణ కోసం చర్యలు తీసుకుంటున్నట్లు పంచాయతీ పాలక వర్గ సభ్యులు ఆదివారం పేర్కొన్నారు. గ్రామంలో 343వ వారం స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని ఐదవ వార్డులోని హనుమాన్ దేవాలయ ప్రాంగణంలో చేపట్టారు. ఈ సందర్భంగా వారు పిచ్చి మొక్కలను తొలగించి, ఆలయ పరిసరాలను శుభ్రం చేశారు. ప్రతీ ఆదివారం 2 గంటల పాటు శ్రమదానం నిర్వహిస్తున్నామని ఉప సర్పంచ్ ఆంజనేయులు గౌడ్, బీఆర్ఎస్ నాయకులు మన్నె నవీన్ యాదవ్‌లు తెలిపారు. మంత్రి హరీశ్‌రావు సూచన మేరకు గ్రామంలో 100% ప్లాస్టిక్ నియంత్రణకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో మెకిన్ యువత, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

మనోహరాబాద్(తూప్రాన్): మండలం కూచారం గ్రామంలో నేచర్ ఐకాన్ యూత్ సభ్యులు గత 249 వారాలుగా స్వచ్ఛభారత్ కార్యక్రమాలను చేపడుతూ.. పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు. ఆదివారం గ్రామంలోని హరిత వనంలో మొక్కల వద్ద పాదులను శుభ్రం చేశారు. పిచ్చి మొక్కలను తొలగించి, పరిసరాలను శుభ్రం చేశారు. అనంతరం గ్రామంలో ప్లాస్టిక్ వాడకం, మొక్కల పెంపకం గూర్చి ప్రజలకు అవగాహన కల్పించారు.



ఆర్ఎస్ఎస్ వార్షికోత్సవ వేడుకల్లో ప్రముఖ్‌లు

ధర్మ రక్షణకు పోరాడాలి

మనోహరాబాద్(తూప్రాన్): యువత ధర్మ రక్షణ, దేశ రక్షణకు నిరంతరం పోరాడాలని ఆర్ఎస్ఎస్ వక్త కృష్ణారెడ్డి యువతకు సూచించారు. ఆదివారం ఆర్ఎస్ఎస్ వార్షికోత్సవ వేడుకలలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మండల శాఖ ఆధ్వర్యంలో యువతతో పిరమిడ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గోవర్ధన్‌గౌడ్, విభాగ్ ధర్మ జాగరణ ప్రముఖ్ వెంకటేశ్‌గౌడ్, స్వయం సేవకులు పాల్గొన్నారు.

బీజేపీ జెండా ఆవిష్కరణ



జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు

నర్సాపూర్‌రూరల్: మండలంలోని నారాయణపూర్ గ్రామంలో బీజేపీ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గ్రామంలోని యువకులు, నాయకులు పెద్ద ఎత్తున పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సింగాయపల్లి గోపి, నర్సాపూర్ అసెంబ్లీ కన్వీనర్ వాల్దాస్ మల్లేశ్‌గౌడ్, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు రమేశ్ గౌడ్, నర్సాపూర్ కౌన్సిలర్ గోడ రాజేందర్, నర్సాపూర్ పట్టణ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్, నర్సాపూర్ బీజేవైఎం మండలాధ్యక్షుడు పోతురాజు అనిల్, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు కుమార్, మండల ప్రధాన కార్యదర్శి నాగేశ్‌గౌడ్, మండల ఉపాధ్యక్షుడు సురేశ్, బీజేవైఎం మండల ఉపాధ్యక్షుడు చాకలి ప్రవీణ్, బీజేవైఎం ప్రధాన కార్యదర్శి గానుగ అనిల్ ముదిరాజ్, ఎస్సీ మోర్చా మండల ఉపాధ్యక్షుడు కిష్టని చిన్న, బీజేవైఎం మండల కార్యదర్శి లక్ష్మణ్ ముదిరాజ్, నారాయణపూర్ బూత్ అధ్యక్షుడు దుర్గాప్రసాద్, లింగాపూర్ బూత్ అధ్యక్షుడు శ్రీకాంత్, బీజేవైఎం గొల్లపల్లి బూత్ అధ్యక్షుడు చాకలి ఉదయ్, గ్రామ సభ్యులు నక్కరాజు పాల్గొన్నారు.

రాళ్లను తొలగించి.. మట్టి వేయాలి



రోడ్డు పక్కన వేసిన రాళ్లు

అల్లాదుర్గం(మెదక్): ఇటీవల సిమెంట్ రోడ్డు వేసి, పక్కన మొరం మట్టి వేయాల్సి ఉండగా.. కాంట్రాక్టర్ మాత్రం పెద్ద పెద్ద రాళ్లు పెట్టాడు. దీంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. మండల పరిధిలోని అప్పాజీపల్లి గ్రామం నుంచి తండాకు వెళ్లే పంచాయతీరాజ్ రోడ్డుపై ఇటీవల రూ.5 లక్షల నిధులతో సిమెంట్ రోడ్డు వేశారు. రోడ్డు పక్కన మొరం మట్టి వేయాల్సి ఉండగా, కాంట్రాక్టర్ పెద్ద పెద్ద రాళ్లు పెట్టాడు. దీంతో వాహనదారులు అవస్థలు పడుతున్నారు. రాత్రి వేళ ఎదురుగా వాహనం వస్తే రోడ్డు కిందకు ద్విచక్రవాహనదారుడు వెళ్లి ప్రమాదం జరుగుతుందని స్థానికులు చెబుతున్నారు. అధికారులు స్పందించి, రాళ్లను తొలగించి మట్టి వేయాలని స్థానికులు కోరుతున్నారు.



టేక్మాల్(మెదక్): ఉపాధ్యాయులతో పూర్వ విద్యార్థులు

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



శివ్వంపేట(నర్సాపూర్): దొంతిలో..

టేక్మాల్(మెదక్): మండల కేంద్రం టేక్మాల్ ఉన్నత పాఠశాలలో 1988 – 89 పదో తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. చదువు చెప్పిన ఉపాధ్యాయులను సన్మానించి, ఆశీర్వాదం తీసుకున్నారు. పూర్వ విద్యార్థులు కుటుంబ సమేతంగా హాజరై భోజనం చేశారు. చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఆటలు ఆడుతూ, పాటలు పాడుతున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ నాయికోటి సుప్రజాభాస్కర్, పూర్వ విద్యార్థులు కొండ మురళి, ఈశ్వర్, శ్రీధర్, శ్రీనివాస్, బాగయ్య, దత్తాత్రి, సునీత, సరళ, సంగీత, కృష్ణవేణి, బుజ్జి, వాలి తదితరులు పాల్గొన్నారు.

శివ్వంపేట(నర్సాపూర్): మండలంలోని దొంతి గ్రామంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. శివ్వంపేట ఉన్నత పాఠశాలలో 1993 – 94 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న వారందరూ అప్పటి గురువులు శాస్త్రుల పురుషోత్తమశర్మ, ప్రకాశ్, రంగయ్య, రామకృష్ణయ్య, రాఘరామశర్మలను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంఈఓ బుచ్చనాయక్ పాల్గొన్నారు.

పేదలకు సీఎంఆర్ఎఫ్ వరం



చిలప్‌చెడ్(నర్సాపూర్): చెక్కు అందిస్తున్న ఎంపీపీ వినోదరెడ్డి



చెక్కులు అందిస్తున్న సునీతారెడ్డి

నర్సాపూర్: సీఎం రిలీఫ్ ఫండ్ పథకం పేదలకు వరం లాంటిదని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతారెడ్డి పేర్కొన్నారు. ఆమె ఆదివారం స్థానిక తన క్యాంపు కార్యాలయంలో పలువురు లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. నర్సాపూర్‌కు చెందిన శ్రీనివాస్, కౌడిపల్లి మండలం తునికికి చెందిన అమీనా కుటుంబ సభ్యులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆమె అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ పేదలు అస్వస్థతకు గురై చికిత్స చేయించుకున్న అనంతరం వారికి ఆర్థికసాయం చేయడానికి ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. అందులో భాగంగా చికిత్స అనంతరం దరఖాస్తు చేసిన వారికి ఆర్థికసాయం అందచేస్తున్నారని వివరించారు. కార్యక్రమంలో పలువురు బీఆర్ఎస్ నాయకులు సత్యంగౌడ్, షేక్ హుస్సేన్, సుధాకర్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, దావూద్ తదితరులు పాల్గొన్నారు.

చిలప్‌చెడ్(నర్సాపూర్): మండల కేంద్రమైన చిలప్‌చెడ్ గ్రామంలో సికింద్లాపురం చెన్నమ్మకు రూ. 40 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కును ఎంపీపీ వినోదరెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో జాగృతి మహిళా విభాగం జిల్లా కో కన్వీనర్ అరుణరెడ్డి, నాయకులు విష్ణు, భాస్కర్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

ఘనంగా బంగారమ్మ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం



ధ్వజస్తంభ నిర్మాణానికి పూజలు నిర్వహిస్తున్న భక్తులు



బంగారమ్మ విగ్రహాన్ని ఊరేగిస్తున్న గ్రామస్తులు

శివ్వంపేట(నర్సాపూర్): మండల పరిధిలోని తిమ్మాపూర్ అటవీలో కొలువైన బంగారమ్మతల్లి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం ఆదివారం కనుల పండువగా ప్రారంభమైంది. అటవీలో చెట్టు కింద స్వయంబుగా కొలువైన బంగారమ్మతల్లికి దాతల సాయంతో నూతన ఆలయ నిర్మాణం చేపట్టారు. గ్రామంలోని ఆంజనేయస్వామి ఆలయం నుంచి బంగారమ్మ తల్లి విగ్రహాన్ని మేళ తాళాలతో ఊరేగింపుగా నూతన ఆలయం వరకు తీసుకెళ్లారు. వేద పండితుడు శాస్త్రుల వామనశర్మ ఆధ్వర్యంలో పూజలు చేశారు. సోమవారం విగ్రహ ప్రతిష్ఠతో పాటు ధ్వజస్తంభం ఏర్పాటు చేస్తామని నిర్వాహకులు తెలిపారు. పూజా మహోత్సవంలో నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, హైకోర్టు న్యాయవాది శివకుమార్‌గౌడ్ దంపతులు, ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, జెడ్పీటీసీ పబ్బ మహేశ్‌గుప్తా, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రగౌడ్, జెడ్పీ కో ఆప్షన్ మెంబర్ మన్సూర్, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షురాలు లావణ్యమాధవారెడ్డి, సర్పంచ్ అనూష, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రమణగౌడ్, నాయకులు వెంకట్‌స్వామి, గంగాధర్ తదితరులు ఉన్నారు.

ఆర్థికసాయం అందజేత



శివ్వంపేట(నర్సాపూర్): ఆర్థికసాయం అందిస్తున్న జెడ్పీటీసీ మహేశ్‌గుప్తా



చిన్నశంకరంపేట(మెదక్): చందంపేటలో..



కౌడిపల్లి(నర్సాపూర్): ఆర్థికసాయం చేస్తున్న స్నేహితులు

శివ్వంపేట(నర్సాపూర్): అనారోగ్యంతో మృతి చెందిన బాధిత కుటుంబాలను ఆదివారం జెడ్పీటీసీ పబ్బ మహేశ్‌గుప్తా పరామర్శించి, ఆర్థికసాయం అందజేశారు. మండల కేంద్రం పరిధిలోని గుండ్లపల్లి గ్రామానికి చెందిన బోల్ల శాంతమ్మ, అత్తపల్లి మహేశ్ అనారోగ్యంతో మృతి చెందారు. దీంతో బాధిత కుటుంబాలను పరామర్శించి, రూ. 5 వేల నగదుతో పాటు నిత్యావసర సరుకులు అందజేశారు. ఇదే గ్రామానికి చెందిన గ్రామ పంచాయతీ కార్మికుడు బాలయ్యకు ప్రమాదవశాతు కాలు విరగడంతో చికిత్స కోసం రూ. 5 వేల నగదుతో పాటు నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మకమిటీ చైర్మన్ వెంకట్‌రెడ్డి, సర్పంచ్ శ్రీనివాస్‌యాదవ్, మాజీ సర్పంచ్ తాటి కృష్ణయ్య, బీఆర్ఎస్ నాయకులు గౌరీశంకర్, కొండల్, నాగరాజు, షేక్‌ఆలీ తదితరులు ఉన్నారు.

కౌడిపల్లి(నర్సాపూర్): తమతో చదువుకున్న స్నేహితుడు ఆకస్మిక మృతి చెందడంతో చలించిన స్నేహితులు బాధిత కుటుంబ సభ్యులకు ఆదివారం ఆర్థికసాయం చేశారు. మండలంలోని సలాబత్‌పూర్ మర్రిచెట్టుతండా పంచాయతీ పరిధిలోని వీరమాన్‌సింగ్ తండాకు చెందిన అంగోత్ సురేందర్(41) గతనెల 31న ఇంట్లో కరెంట్ సరఫరా కావడం లేదని మరమ్మతులు చేసే ప్రయత్నంలో కరెంట్ షాక్ కు గురై మృతి చెందాడు. దీంతో కౌడిపల్లి ఉన్నత పాఠశాలలో 1998 – 99 సంవత్సరం 10వ తరగతి బ్యాచ్ స్నేహితులు కలిసి మృతుడి చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులర్పించారు. అనంతరం ఆ కుటుంబాన్ని పరామర్శించి, మృతుడి భార్యకు రూ. లక్ష ఆర్థిక సహాయం అందచేశారు. ఈ కార్యక్రమంలో మండల కోఆప్షన్ సభ్యులు హైమద్, అమరేందర్‌రెడ్డి, రాజు, జగన్, షఫి, దన్ను, కృష్ణ, మల్లేశ్, సత్యనారాయణ, సతీశ్, నాగరాజు, రవి తదితరులు పాల్గొన్నారు.

చిన్నశంకరంపేట(మెదక్): మండలంలోని చందంపేట గ్రామంలో ఇటీవల తల్లిదండ్రులను కోల్పోయి ఆనాథలైన చిన్నారులను బీజేపీ రాష్ట్ర నాయకుడు తాళ్లపల్లి రాజశేఖర్ పరామర్శించి, ఆర్థికసాయం అందించారు. అలాగే మల్లుపల్లిలో నిరాశ్రయులైన చౌదరిపల్లి నర్సింలు కుటుంబ సభ్యులకు, గవ్వలపల్లి గ్రామంలో ఇటీవల చంద్‌పాష్‌కు చెందిన నివాస పూరిళ్లు దగ్గం కాగా వారికి ఆర్థికసాయం అందించారు. కామారం తండాలో మాత ఆలయ నిర్మాణానికి అవసరమైన అమ్మవారి విగ్రహం ఇప్పిస్తానని తండా వాసులకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు పోగుల రాజు, వనం నర్సింలు, దశరథం, రామ్ నరేశ్, ఆశోక్ తదితరులు పాల్గొన్నారు.